## పంట పూర్తిగా నష్టపోయాం మమ్మల్ని ఆదుకోవాలి



6 లో


# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 23 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 10




# తగ్గేదేలే.....

## చేరికలపై పార్టీల ఫోకస్

## నేతలకు గాలం ...!

## రంజుగా మారిన రాజకీయం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో లోక్ సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మరో వైపు ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్రుల నామినేషన్ల పర్వం కొనసాగుతుండగా లోక్ సభ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీల్లోని సీనియర్ నాయకులతో పాటు మండల , గ్రామ స్థాయి నేతలు, ప్రజా ప్రతినిధులు తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తుండడంతో రాజకీయం రంజుగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీలు సమావేశాలతో క్యాడర్‌ను జాగృతం చేయడంతో పాటు చేరికలను ప్రోత్సహిస్తున్న పార్టీలు మంది మార్బలంతో జనంలోకి

మిగతా 2లో..

---

ఆయిల్ ఫామ్ రైతులకు అన్ని రకాలుగా

## చేయూత అందిస్తాం

ఇన్పుట్ సబ్సిడీ కొరకు ఉన్నత

అధికారులకు నివేదిక పంపించాం

ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు ఏర్పాట్లు

జరుగుతున్నాయి

ములుగు జిల్లా ఉద్యానవన

అధికారి వేణుమాధవ్ వెల్లడి

సూర్య కథనానికి స్పందన



3 లో



3 లో

## ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పి

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాము

కేంద్ర న్యాయ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కిరణ్ రిజిజు



## నామినేషన్ల జాతర

వరంగల్ పార్లమెంట్ స్థానానికి

నాలుగవ రోజు 11 నామినేషన్లు

2 లో



## పీడిత ప్రజల విముక్తి సిపిఐ ఎంఎల్ తో సాధ్యమవుతుంది

### జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు

### ఘనంగాసిపిఐ ఎంఎల్ 55వఆవిర్భావ వేడుకలు



నెల్లికుదురు ఏప్రిల్ 22మేజర్ న్యూస్(సూర్య): దేశంలో విడుద ప్రజల విముక్తిసిపిఐ ఎంఎల్ తోనే సాధ్యమవుతుందనిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులుఆలకుంట్ల సాయిలు అన్నారు. సోమవారం నెల్లికుదురు, ఆలేరు, మేచరాజుపల్లి, దుర్గ భవాని తండా గ్రామ పంచాయతీభగ్న తండాలో సిపిఐ ఎంఎల్ డివిజన్,జిల్లా,మండల నాయకులు సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవంలో మార్కిస్ట్ మహో పాధ్యాయులు లెనిన్154 జయంతిని పురస్కరించి, జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాననిలబడని నాయకులు దొరలు పటేల్లు,భూస్వాములకువ్యతిరేకంగా పోరాటం చేసిందని అన్నారు. రైతాంగ సమస్యలపై గిట్టుబాటు ధరలు కావాలనిఅనేక పోరాటాలు నిర్వహించి,అనేకమంది విప్లవకారులు పీడితప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగాచేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న,మండల కార్యదర్శిఇరుగు అనిల్ డివిజన్ నాయకులు బండపల్లివెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య,నాయకులు ఈర్ల వెం కన్న, కేశవులు,ఎంకీ యాకయ్య, లెనిన్, ప్రసాద్,సైదులు తదితరులుపాల్గొన్నారు.

# తగ్గేదేలే....

మొదటి పేజీ తరువాయి..

వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటి దాకా సమావేశాలతో పాటు చేరిక లపై ఎక్కువ దృష్టి సారించిన పార్టీలుజనం బాట పడుతున్నారు. ముఖ్యంగా వరంగల్ లోక్ సభ నియోజకవర్గం లో తలపడుతున్న కాంగ్రెస్, బీజేపిలు ఎన్నికల సమరంలో దూసుకుపోతుండగా బీఆర్ఎస్ పార్టీ కూడా ఎన్నికల సమరానికి సిద్దమైంది. మొదటగా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించారు. తరువాత మండల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌నుఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు..నాయకుల స్థాయిని బట్టి మాట్లాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొందరికి పదవుల మీద భరోసా ఇస్తున్నారు. అధికార కాంగ్రెస్ లోకి వెళ్లే వారిలో చాలా మంది స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ భరోసా ఇవ్వాలని, కాంట్రాక్ట్ పనులు ఇప్పించాలని షరతు పెడుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల్లో తమ సెగ్మెంట్ లో మెజార్టీ కోసం పార్టీ నేతలు కోరిన కోరికలకు ఓకే చెప్పుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతుంది. పట్టణాల్లో మున్సిపల్ కౌన్సిలర్లుగా పోటీ చేయడానికి సిద్దంగా ఉన్న నేతలు టిక్కెట్ కోసం మాట తీసుకుంటున్నారని, అలాగే మండలాల్లో ఎంపిపి, జడ్పి టీసి పదవులతో పాటు ఎంపిటిసిలుగా సర్పంచ్లుగా పోటీ చేయడానికి సహకారం కోరుతున్నారని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. బిజేపి లోకి కూడా వలసలు పెరిగాయి. వారిలో చాలా మంది రకరకాల కోరికలు కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## చేరికలపై ఫోకస్...

లోక్ సభ ఎన్నికల్లో గెలవాలంటే అందరిని అక్కున చేర్చుకోవాలన్న ఉద్దే శంతో వారు కోరిన కోరికలకు పార్టీలు తలూపుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. బీఆర్ఎస్ నుండి రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన ఆరూరి రమేష్ మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఓటమి చెందారు. బిజేపి లోకి చేరిన ఆరూరి రమేష్ వరంగల్ ఎంపి బిజేపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఎంపిగా గెలువాలనే లక్ష్యంతో తనను నమ్ముకున్న వారికి న్యాయం చేస్తానని ఆయన భరోసా ఇస్తున్నారు. నియోజకవర్గాల్లో చేరికలపై ఫోకస్ పెట్టారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నాయకులకు గాలం వేస్తున్నారు. ఇ ప్పటికే పలువురు నేతలు బిజేపిలో చేరారు. కాగా బీఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉండగా, అధికారం పోగానే పలువురు నేతలు కాంగ్రెస్,, బిజేపి లో చేరిపోయారు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు అప్రమత్తమయ్యారు. క్యాడర్‌ను కాపాడుకునేందుకు వారిని బుజ్జగిస్తున్నారు. రాజకీయ పార్టీలు ఒక వైపు ప్రత్యర్థి పార్టీల నేతలకు తాయిలాల ఎర చూపుతూ వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తుండగా మరో వైపు సభలు, సమావేశాలతో క్యాడర్ లో జోష్ నింపే ప్రయత్నం చేస్తూ జనం బాట పడుతున్నారు. ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తారో చూడాలి మరి.

# నామినేషన్ల జాతర

### వరంగల్ పార్లమెంట్ స్థానానికి

### నాలుగవ రోజు 11 నామినేషన్లు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా వరంగల్ లోక్ సభ నియోజక వర్గానికి నాలుగవ రోజైన సోమవారం 10 మంది అభ్యర్థులు 11 నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం 15- వరంగల్ ఎస్సిపార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి గా మారపల్లి సుధీర్ కుమార్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు సోమవారం ఒక సెట్‌నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇండిపెండెంట్ (స్వతంత్ర) అభ్యర్థి గా తాళ్లపల్లి వెంకటయ్య ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారని, అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి గా ఇసంపల్లి వేణు ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.ఐ ఎన్ సి అభ్యర్థి గా కడియం కావ్య ఒక సెట్ నామినేషన్ పత్రాలను,ఇండిపెండెంట్ (స్వతంత్ర) అభ్యర్థి గా మంద నరేష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థిగా బొచు రాజు ఒక సెట్ నామినేషన్ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థిగా శనిగరపు రమేష్ బాబు 2 సెట్ నామినేషన్ పత్రాలను, మేకల సుమన్, ధర్మ సమాజ్ పార్టీ రిజిస్టర్డ్ (అన్ రికగ్నైసడ్) అభ్యర్థిగా 1 సెట్ నామినేషన్ పత్రాలను, పొగుల అశోక్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారని, విదు థలై చిరు థైగల్ కాచి పార్టీ అభ్యర్థి గా మచ్చ దేవేందర్ ఒక సెట్ నామినేషన్ వేశారని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు. కాగా, మొదటి, రెండవ, మూడవ, నాల్గవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం 19 మంది అభ్యర్థులు 22 నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య తెలిపారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పి

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాము

### కేంద్ర న్యాయ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కిరణ్ రిజిజు

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో సోమవారం బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్. సీతారాం నాయక్ నామినేషన్ ను దాఖలు చేశారు. అనంతరం బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోరుతూ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో లో బోనాలు , పోతరాజుల విన్యాసాలు, కొమ్ము నృత్యాలు, గిరిజన సాంప్రదాయ నృత్యాలు, డప్పు కళాకారుల విన్యాసాలతో ఈ రోడ్ షో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంను నుంచి అట్టహాసంగా తహశీల్దార్ కార్యాలయ సెంటర్ వరకు కొనసాగింది. ముఖ్యఅతిథిగా కేంద్ర న్యాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరై ప్రజలనుద్దేశించికేంద్రమంత్రి మాట్లాడుతూ



గత 70 సంవత్సరాలుగా దేశంలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలను మోడీ సర్కార్ పరిష్కరించిందని కాంగ్రెస్ పార్టీ ఒక వర్గానికి ప్రాధాన్యతను ఇచ్చి మిగతా వర్గాలను విస్మరించిందని విమర్శించారు. ఆదివాసి గిరిజన మహిళను రాష్ట్రపతి ని చేసిన ఘనత భాజపా కే దక్కిందని , ఉద్యోగ రాజకీయాలలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ముచ్చటగా 3 వ సారి మోదీని ప్రధాన మంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్ షోలో బీజేపీ కేంద్ర కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని. ధర్మారావు, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.





# ఆయిల్ ఫామ్ రైతులకు అన్ని రకాలుగా చేయూత అందిస్తాం

**ఇన్పుట్ సబ్సిడీ కొరకు ఉన్నత అధికారులకు నివేదిక పంపించాం**

**ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి**

**ములుగు జిల్లా ఉద్యానవన అధికారి వేణుమాధవ్ వెల్లడి**

**సూర్య కథనానికి స్పందన**



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్) : జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని జిల్లా ఉద్యానవన అధికారి వేణుమాధవ్ సోమవారం సూర్యప్రతినిధికి వివరించారు. ఆందోళనలో ఆయిల్ ఫామ్ రైతులు అనే శీర్షికన సోమవారం సూర్యా దినపత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. ఎన్నికలు ఉండడం వల్ల ఇన్పుట్ సబ్సిడీ అందించడంలో జాప్యం జరుగుతుం దని, మొదటి విడత ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతులకు 75% ఇన్పుట్ సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. మిగతా 25% రైతులతో పాటు రెండో విడత ఇన్పుట్ సబ్సిడీ కొరకు జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించామని ఈ ప్రక్రియ అంతా ఆన్లైన్ లోనే జరిగిందని ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సమిష్టి నిధులతో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందుతుందని ఇందువల్లే కాస్త జాప్యం జరుగుతుందని ఆయన వివరించారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు జిల్లాస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తున్నారని, మరో ఆరు నెలల్లోనే ఫ్యాక్టరీ నిర్మాణం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని గతంలో సూర్యాపేట నుండి అశ్వరావుపేటకు పామాయిల్ రవాణా చేసిన చరిత్ర ఉందని కానీ ప్రస్తుతం జిల్లా రైతులకు ఇబ్బందులు కలగకుండా పంట చేతికి వచ్చే సమయం వరకు ఫ్యాక్టరీ నిర్మాణం అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కాగా ఆయిల్ ఫామ్ సాగులో ప్రధానంగా ఎలకల బెడద ఉన్నందువల్ల అందుకు సంబంధించి మొక్కలు నాటే సమయంలో రైతులు మొక్క మొదలు కవర్ అయ్యేలా జాలి ఏర్పాటు చేసుకుంటే ఎలకల నుండి రక్షణ కలుగుతుందని ఆయన ఆయిల్ ఫామ్ రైతులకు సలహా అందించారు.

# ప్రతిఘటన పోరాటాన్ని ఎత్తి పడదాం

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్ (సూర్య): మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154 వ జయంతి మరియు సిపిఐ(ఎం-ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి మోట్ల తండా బోడగుట్ట తండా గ్రామాలలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్కె బాబన్న మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్,నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్, తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎం-ఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు. పిడుతుల పక్షాన నిలబడి, దొరలు, పటేల్,






భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినదని అన్నారు. జీతగాళ్ల సమ్మె,కూలిరేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిందని, పోడు భూములను కొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశాలరని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎం-ఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు లింగంపల్లి లింగన్న జంగిలి సోనర్సన్న బాలు బానోత్ వెంకన్న జగన్ రాములు వెంకన్న ఎస్ కే సైదులు చిన్నబోయిన కొమరయ్య చిన్నబోయిన వెంకన్న వెంకటేశ్వర్లు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో నివాసముంటున్న దూలం సంజన తిరుపతి గౌడ్ ల కుమారుడు అభినవ్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దాన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన సంజన తిరుపతి గౌడ్ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.





## కేకులు కొవ్వొత్తులకు బైబై

**పుట్టినరోజు వేడుకలు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం**

తొర్రూర్ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : తోరూర్ పట్టణానికి చెందిన ప్రముఖ రాజ్యలక్ష్మి మార్ట్ అధినేత వేమిశెట్టి జగదీష్ తన పుట్టినరోజు వేడుకలను కొవ్వొత్తులకు కేకులకు బై బై చెప్పి పెద్ద ముప్పారం లోని అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం మరియు తొర్రూర్ లోని గోశాల లో గోవుల దాన నిమిత్తమై 1000 రూపాయల నగదు గోశాల నిర్వాహకులకు అందజేసినారు. వేమిశెట్టి. జగదీష్ పుట్టినరోజు నాడు పెళ్లి రోజు నాడు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటారు.

## హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించిన అలివేణి నాగరాజు దంపతులు



తొర్రూరు.ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): తోరూర్ పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల హరిహర క్షేత్రు అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధి దేవాలయ నిర్మాణం ట్రస్ట్ సభ్యుడిగా ఉన్నటువంటి చకిలేల. అలివేణి నాగరాజు, దంపతులు లక్ష రూపాయలు ప్రకటించి గతంలోనే 50 వేల రూపాయలు ఇచ్చి ఉన్నారు. మిగతా వాటిలో భాగంగా సోమవారం రోజు 35 వేల రూపాయల కరెంటు సామాన్లు ఇప్పించినారు. దేవాలయంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్న సందర్భంగా ఉదార స్వభావంతో సహకరించిన అలివేణి నాగరాజు దంపతులకు కృతజ్ఞతలు తెలిపినారు. దేవాలయ కమిటీ నిర్వాహకులు. స్వామి వారి ఆశీస్సులు వారిపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం.. దేవాలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కావున దాతలు అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని, అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహకులు దారం.ప్రసాద్ దాతలను కోరినారు.

## కడియం కావ్య గెలుపు కోసం బైక్ ర్యాలీ

గీసుగొండ: మేజర్ న్యూస్ సూర్య , ఏప్రిల్ 22 : గీసుగొండ మండలంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రుద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని,నల్ల చట్టాలు తెచ్చి రైతులను మోసం చేసిందని ఆరోపించారు.బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ అధికారం లోకి వస్తే పేద లకు న్యాయం జరుగుతుందని,ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు కొమ్ము వినయ్ ,పవన్ ,అభిలాష్ ,ప్రశాంత్ ,శివ, అనిల్ ,రామ్ ,ప్రకాష్ ,శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ,నవీన్ పాల్గొన్నారు.



# గ్రామ సంఘాలు ప్రధాన పాత్ర పోషించాలి



## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునుగాల దయాకర్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామ సంఘాలు ప్రధాన పాత్ర పోషించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునుగాల దయాకర్ అన్నారు. సోమవారం మండలంలోని జల్లి గ్రామంలో భవాని గ్రామైక్య సంఘ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలకు చిన్న సంఘాల సభ్యులకు బలమైన వేదికలుగా గ్రామ సంఘాలు తోడ్పడుతున్నాయని, గ్రామ సంఘాలు సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్య మొదలగు అంశాలలో మహిళలను చైతన్యం చేయడానికి, గ్రామ సంఘాలు వారధిగా నిలిచాయన్నారు.పంచ సూత్రాలు, కట్టుబాట్లు, జవాబు దారుతనంతో గ్రామ సంఘాలు ప్రయాణించడంలో సంఘ సభ్యుల భాగస్వామ్యం కీలకమైందని తెలియజేశారు. ఆర్థికపరమైన అంశాలలో బ్యాంకులకు తీసిపోని విధంగా సేవలు అందిస్తూ, చార్టెడ్ అకౌంట్ ద్వారా ఆడిట్ నిర్వహించుకుంటూ విజయవంతంగా ప్రయాణించడంలో గ్రామస్థాయి సిబ్బంది, సెర్ప్ సిబ్బంది కృషి ప్రశంసనీయమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ఆరోగ్యాలను పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం సంఘ సభ్యులు బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుజాత, గ్రామ సంఘం అధ్యక్షురాలు తండ సుజాత, కవిత, రజిత, వివోఏ అస్మా , చిన్న సంఘాల లీడర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## టిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపి పార్టీలోకి ఊపందుకుంటున్న వలసలు



పర్వతగిరి (ఏప్రిల్ 22) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని అనేక గ్రామాల నుండి టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపిలో సోమవారం చేరినారు. చేరిన వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆరూరి రమేష్ ఆహ్వానించారు. మాజీ ఏఎంసి డైరెక్టర్ పట్టపూరం ఏకాంతం గౌడ్ మరియు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ 7 వ వార్డు మెంబర్ మూడు శౌర్య, మూడు యాకూబ్, జాతోత్ బిక్కు, మూడు గోపాల్, శివ, రమేష్, చిన్ని, రవికుమార్, పూర్ణ చందర్, గౌస్, కాంగ్రెస్ నాయకులు బానోత్ అరవింద్, ప్రవీణ్, ప్రదీప్, అంజి, శ్రీనివాస్, రమేష్, భాస్కర్, వీరన్న 50మంది టిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపిలో చేరినారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ముత్తిరెడ్డి కేశవరెడ్డి మండల ఇన్చార్జి మల్లాడి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్ష బీభత్సం



డోర్నకల్ ఏప్రిల్ 22: మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది.ఆదివారం సాయంత్రం అకాల వర్షం,గాలి దుమారానికి చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి పడి విద్యుత్ సరఫరా కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉయ్యాలవాడ లో రాధాకృష్ణ ఇంట్లోని కొబ్బరి చెట్టుపై చలి పిడుగుపడి చెట్టు కాలిపోయింది. ప్రధాన రహదారిపై చెట్టు కూలి, విద్యుత్ తీగలు తెగి పోయాయి.హరిజనవాడలో ఇంటి రేకుల షెడ్డు గాలి దుమారానికి లేచి పడిపోయింది. అదేవిధంగా మండలంలోని రైతుల పంటలు తడిసిపోగా.. మామిడి కాయలు రాలిపోయాయి. వడగండ్ల వానతో వడ్లు రాలిపోయి తడిసిపోయాయి మొక్కజొన్న రాశులు తడిసి పోయాయి. దీంతో మండలంలో ఈ సీజన్ సాగు రైతులు తీవ్రంగా, నష్టపోయారు.గాలి బీభత్సానికి ,అకాల వర్షం వలన ఏ మేర పంటనష్టం జరిగిందో,మండలంలో పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## నూతన వదువరులకు కానుక అందించిన అల్లం బాలకిశోర్ రెడ్డి సేన



గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య ,ఏప్రిల్ 22: గీసుగొండ మండలంలోని ఆరేపల్లిహావేలి లో నూతన వదువరులైన త్రివేణి – గణేష్ లకు ప్రజా సేవకులు అల్లం బాలకిశోర్ రెడ్డి అందంచిన కానుకను అల్లం మర్రెడ్డి ఆధ్వర్యంలో వదువరులకు అందచేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాంబాబు,రాజ్ కుమార్,చేరాలు, తిరుపతి,రాజు పాల్గొన్నారు.

## సఖి సేవలపై అవగాహన కార్యక్రమం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సఖి సేవలపై మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాశక్తి వివో గ్రూపు సభ్యులకు సఖి కేంద్రం సేవల గురించి మహిళా రక్షణ చట్టాలు గృహహింస నిరోధక చట్టం పై అవగాహన కల్పించడం జరిగింది.సఖి లీగల్ కౌన్సిలర్స్ శోభారాణి, సుధలు మాట్లాడారు. సమాజంలో మహిళలు, బాలికలు అనేక హింసలకి గురి అవుతున్నారని వేధింపులు ఎదుర్కొనే మహిళకు రక్షణ అందించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సఖి కేంద్రాలను తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని అలాగే మహిళల రక్షణ చట్టాల పై సఖి కేంద్రంలో అందిస్తున్న సేవల పై అవగాహన కల్పించారు. అలాగే మహిళా హెల్ప్ లైన్ కోసం 181, 0879- 3571832 నెంబర్లకు కాల్ చెయ్యాలని వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. అనంతరం సఖి సేవల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీసీ స్కెచ్, వివోఏ అధ్యక్షురాలు అనిత, గ్రూప్ సభ్యులు, కాలని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ శూన్యం.. ట్యాంకులు అధ్వానం



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలం ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత. ఇందుకోసం పంచాయతీ మొదలు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. కానీ ఈ పరిస్థితి మండలం లోకానరావడంలేదు. ఫలితంగా ప్రజలకు ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ఉచితంగా సరఫరా చేసున్న తాగునీరు గొంత తడప లేకపోతోంది. ప్రజలు తాగునీటికి ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడుతున్నారు. గాడి తప్పుతున్న భగీరథ లక్ష్యంమండలంలో గ్రామాలలోతాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ఐదేళ్ల క్రితం ప్రారంభించారు. మండలంలో కనీసం ప్రతి పదిహేను రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేయాలి. పంచాయతీల్లో సిబ్బంది కార్యదర్శులు పట్టించుకోకపో వడంతో నిర్వహణ నానాటికీ తీసికట్టుగా మారుతోంది.సమయానుకూలంగా శుభం చేయకపోవడం, క్లోరినేషన్ పూర్తిగా మరిచిపోవడంతో తాగేనీటిలో చెత్తా చెదారంతో పాటు నాచు వస్తోందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కావడంతో ట్యాంకుల శుభ్రత తప్పసరి అని స్వయంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులే చెబుతున్నారు. అయినా కార్యదర్శులు తగినంత దృష్టి సారించడం లేదన్న విమర్శలొస్తున్నా యి. ప్రభుత్వం భగీరథ నీటి విషయంలో సందేహాలు వద్దని చెబుతోంది. కానీ శుభ్రత విషయంలో ఆందోళనతో చాలా మంది ఆ నీటిని తాగడానికి ముందుకు రావడంలేదు. ఇళ్ల శుభ్రతకు, దుస్తులు ఉతకడానికి తదితర అవసరాలకు ఎక్కువగా వాడుతున్నారు. ట్యాంకుల వద్దశుభ్రం చేసే తేదీలను రాయాల్సిన బోర్డు కూడా లేదుకొన్నిచోట్ల నెలకు.మరికొన్ని చోట్ల రెండు నెలలకోసారిమండలం లో తాగునీటి సరఫరా ట్యాంకుల పరిశుభ్రత అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుత వేసవిలో శుభ్రత లోపించిన నీటిని తాగితే వ్యాధుల బారిన పడే వీలుంది. ట్యాంకులను ఎప్పుడు శుభ్రం చేసింది? తిరిగి మళ్లీ ఎపుడు శుభ్రం చేయాలనే విషయంలో ప్రత్యేకంగా నామఫలకంపై రాయాలి. కానీ దీన్ని ఎవరూ పట్టించు కోవడం లేదు.వెంకటాపురం మండలంలోవేల మంది జనాభాకు తాగునీటిని సరఫరా ట్యాంకుల మీదనే ఆధారపడి ఉన్నారు మండలంలో ట్యాంకుల శుభ్రత మరిచిపోయారు. ట్యాం కులు పాతవి కావడం, పర్యవేక్షణ లోపం ఫలితంగా పలుచోట్ల మట్టి, వాసనతో కూడిన నీరు సరఫరా అవుతోంది. మండలంలో గత రెండు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది ప్రస్తుతం పెరుగుతున్న ఎండలను, తాగునీటి అవస్థలను దృష్టిలో పెట్టుకునైనా ట్యాంకుల శుభ్రత చేపట్టాలనితాగునీటి సరఫరా చేయాలనిమండల ప్రజలు కోరుచున్నారు.



## యాదవ సంఘం

## భవన నిర్మాణ పనులు ప్రారంభం

గీసుగొండ: మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 22, మండలము లోని మచ్చాపూర్ గ్రామములో శ్రీ నాగేంద్ర స్వామి యాదవ సాంఘ భవన నిర్మాణ పనులను యాదవ సంఘం సభ్యులు, సామజిక వేత్త అల్లం మర్రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ ఐకమత్యం తో కుల సంఘ భవనం నిర్మించుకోవటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు బోడకుంట్ల ప్రకాశ్,నరిశెట్టి నరేందర్, మదాసీ రాంబాబు, యదవ సంఘౌ నాయకులు మర్రియల్లయ్య ,కుమారస్వామి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మర్రి రాజలింగం, గుండబోయిన కుమారస్వామి,మర్రి రాజు,కుమారస్వామి, సురేష్ యాదవ్ , యాకయ్య,ప్రవీణ్,రాజు, కుంట రమేష్, మంద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తాటి చెట్టు పై నుండి పడడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలం లోని ఎల్లాయగూడెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన వేముల ఎల్లగౌడ్ అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా కల్లు గీయడానికి సమీపంలోని తాటివనానికి వెళ్ళాడు. కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడ్డాడు. దీంతో కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం అతన్ని నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## నెట్ బాల్ కోచింగ్

## సమ్మర్ క్యాంప్ ఏర్పాటు



కేసముద్రం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ నందు సోమవారం నెట్ బాల్ కోచింగ్ సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్,కోచింగ్ క్యాంప్ నిర్వాహకులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..పీఈటీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నిర్వహించే నెట్ బాల్ కోచింగ్ క్యాంప్ ను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క 'నీటి' పర్యంతమవుతున్న రైతన్నలు....!

### గేదెలకు మేతగా వరి పొలాలు..

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వరి పొలాలు గేదెలకు మేతగా మారాయి. చెన్నారావుపేట గ్రామంలోని కోపాకుల చెరువు ఆయకట్టు కింద రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి వందల ఎకరాల్లో వరి పంటలను సాగు చేశారు. కాని వరి పంటలకు సాగునీరు అందక రైతన్నలకు నీరు అందించే ఎత్తిపోతల పథకం (లిఫ్ట్) మరమ్మతులకు గురి కాగా పంటలకు పూర్తిస్థాయిలో





సాగునీరు అందడం లేదు. అంతేకాక రోజురోజుకు మండుతున్న ఎండలతో వరి పంటలు మొత్తం ఎండి పోతున్నాయి. దీంతో చెన్నారావుపేట-నెక్కొండ ప్రధాన రహదారిలో బతుకమ్మ మోరీ, పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వరి పొలాల్లో పశువుల కాపరి సోమవారం గేదెలను మేపాడు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి వరి పంటలను సాగు చేస్తే పంట చేతికందే సమయానికి సాగునీరు అందక పంటలు ఎండిపోయి గేదెలు తమ కళ్లెదుటే వరి పంటలను మేస్తుంటే రైతులు క ' నీటి ' పర్వంతమవుతున్నారు.

## జన జాతర బహిరంగ సభను

# విజయవంతం చేయాలి



పర్వతగిరి (ఏప్రిల్ 22 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్వత గిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 24న జరిగే సీఎం రేవంత్ రెడ్డి జన జాతర బహిరంగ సభకు పర్వతగిరి మం డలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో మండలంలోని 33 గ్రామపంచాయతీలు 45 బూతుల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు వివిధ హోదాలో ఉన్న మండల జిల్లా అధ్యక్షులు గ్రామ నాయకులు సభకు పాల్గొని విజయవంతం చేద్దామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. టౌన్ అధ్యక్షులు కుసం రాంచందర్ సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు సునీల్ రావు సుధాకర్ శంకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

### పంచముఖి నాగేంద్ర స్వామి18వ వార్షికోత్సవం



తొర్రూర్ ఏప్రిల్ 22. మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర పంచముఖ నాగేంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం 23 ఏప్రిల్ ఉదయం 6 గంటల నుండి నాగేంద్ర స్వామి దేవాలయ 18వ వార్షికోత్సవ శుభ కార్యక్రమాలు జరుగును. కావున భక్తులు అందరూ ఆహ్వానితులే. ఉదయం 6 గంటలకు గోక్షి రాబిశే కం, పంచామృతాభిషేకం, అలంకరణ అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. నివేదన మంత్రపుష్పం మంగళహారతి కార్యక్ర మం నిర్వహించబడును. ఉదయం 10 గంటలకు స్వామివారికి కల్యా ణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడును. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చి భక్తులకు ఇష్ట దైవంగా కొలువై ఉన్నారు. కల్యాణంలో పాల్గొనదలసిన భక్తులు కమిటీ వారిని సంప్రదించగలరు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయబడును. నాగేంద్ర స్వామి కృపకు పాత్రులు కాగలరని నాగేంద్ర స్వామి ఆలయ కమిటీ పూజారులు భక్తులకు తెలియజే స్తున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే. ఆలయ కమిటీ పంచముఖ నాగేంద్ర స్వామి దేవాలయం. తొర్రూర్.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాత్కాలిక సహాయం

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలం ఎదిర గ్రామపంచాయతీ పరిధిలోని యాకన్నగూడెం గ్రామం లో వార్డు సభ్యులు గోగులపాటి రాణి నివాస గృహం విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యం కారణంగా సింగిల్ ఫేజ్ వైర్లు షార్ట్ సర్క్యూట్ వలన పూర్తి గా దగ్ధమైంది ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు మీకుటుంబానికి అండగా ఉంటుందని, వారి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో , పదకొండు వేల రూపాయలను తాత్కాలిక సహాయంఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు సయ్యద్ హుస్సేన్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు





## మోదీ గెలుపు పేద ప్రజల అభివృద్ధికి మలుపు

### నర్మెటలో బూర గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నర్మెట్ట, ఏప్రిల్, 21: (సూర్య మేజర్ న్యూస్ ): నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా గెలిపించుకుంటే పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ రాజు నాయక్ అన్నారు. సోమవారం నర్మెట మండలంలో బూర గెలుపు కోసం డిసి తండాలో మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్తు రాజు నాయక్ బూతు అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూత్లో బూత్ అధ్యక్షులఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని,ప్రియతమ నేత విశ్వ గురువు పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత నరేంద్ర మోడీని 3వసారి భారత ప్రధానమంత్రిగా చేయాలని మరియు పేదలకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.మోడీ ప్రభుత్వం వస్తేనే దేశాన్ని రక్షా అని ప్రపంచ దేశాలే భారతదేశం వైపు చూసే విధంగా గత పది సంవత్సరాల పాలన మన మోడీ ప్రభుత్వమని మరియు 500 సంవత్సరాల హిందువుల కళ అయినటువంటి రామ మందిరాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం ది అని అన్నారు . గత పది సంవత్సరాలలో 370 ఆర్టికల్ , త్రిబుల్ తలాక్ ,స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేద ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ ,ఆయుష్మాన్ భారత్ కార్డు, ఫసల్ బీమా యోజన, దేశంలోని రైతులకి కిసాన్ సమృద్ధి యోజన ,నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల్లో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందాయని అన్నారు.ముచ్చటకు మూడోసారి ప్రధాని గెలిపిస్తే ఐదో ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారతదేశం మూడో ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని మన దేశ భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి గెలిపించాలని అన్నారు. అలాగే మండలంలోని అమ్మా పురం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో 139 బూతు అధ్యక్షులుగా గంగం గాల్ రెడ్డి, 140 బూతు అధ్యక్షులుగా కుంటి మోహన్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, మండల కార్యదర్శి కొర్ర నరేష్, బిజెపి సీనియర్ నాయకులు భూక్య సురేష్, బూత్ అధ్యక్షులు భూక్య శ్రీనివాస్, జగపతి, హుస్సేన్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట పూర్తిగా నష్టపోయాం మమ్మల్ని ఆదుకోవాలి




### రైతులను నిండా ముంచిన అంకుర్ సీడ్స్

### లబోదిబోమంటున్నా రైతులు

### అంకుర్ సీడ్స్ వరితో రైతుల నిరసన... పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

### విచారణ జరిపి న్యాయం చేస్తాం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి

గణపురం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: పంట బాగా వస్తుందని ఆశపడి అంకుర్ సీడ్ వాడితే పూర్తిగా నష్టపోయామని మమ్మల్ని ఆదుకోవాలని బాధిత రైతులు సోమవారం నిరసన వ్యక్తం చేసి స్థానిక ఎస్ఐ మచ్చా సాంబమూర్తి కి ఫిర్యాదు చేశారు. అంకుర్ సీడ్స్ వాడితే మంచి దిగుబడి వస్తుందని ఆశలు చూపి మాయ మాటలు చెప్పి దిగుబడి వచ్చాక ఆ సీడ్స్ ను తామే కొనుగోలు చేస్తామని నమ్మించి రైతులను నిండా ముంచిన విషయం రైతులు వెల్లడించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన 23 మంది రైతులకు అంకుర్ సీడ్స్ ప్రతినిధులు ఈ సీడ్స్ వాడితే బాగా దిగుబడి వస్తుందని మాయ మాటలు చెప్పి 86 ఎకరాలకు సరిపోను ధాన్యాన్ని ఇచ్చారు ఈ ధాన్యం దిగుబడి వచ్చాక తమ అంకుర్ కంపెనీ అధిక రేటుకు కొనుగోలు చేస్తామని చెప్పారు దీంతో రైతులు దండు రాములు. దయ్యాల భద్రయ్య. మల్లయ్య. వడ్లకొండ దుర్వాసులు. వడ్లకొండ తిరుపతి. మామిండ్ల సారంగపాణి. పొట్లూరి సురేష్. రవి. కుమార్. తదితర రైతులు ఆ పంటను సాగు చేస్తున్నారు. ఆ పంట 130 రోజులకు దిగుబడి వస్తుందని 60 రోజులకు పొట్టకు రావాల్సి ఉండగా 35 రోజులకే పోట్ట దశకు వచ్చింది దీంతో ఆందోళన చెందిన రైతులు కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందించారు అప్పటినుండి



సూపర్వైజర్ కంపెనీ ఆర్గనైజర్ కంపెనీ ప్రతినిధులు రైతుల ఫోన్లు ఎత్తకపోవడం నిర్లక్ష్యం చూపడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు వేసిన పంట కూడా ఎకరాకు ఐదు బస్తాలు కూడా రాలేని పరిస్థితి మొత్తం ధాన్యం తాలు గా ఉందని రైతులు తెలిపారు తమకు న్యాయం చేయాలని కోరారు కంపెనీ ప్రతినిధులు పట్టించుకోవడంలేదని తాము నిండా మునిగామని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు దీంతో ఎస్ఐ సాంబమూర్తి బాధిత రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు సీడ్స్ ప్రతినిధులతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సనప పొమ్మయ్యను సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ నుండి బహిష్కరణ

### ఎర్రజెండా నీడలో బూర్జవ పార్టీలకు

### కొమ్ము కాయడం నేరం

### విప్లవోద్యమ ద్రోహులను క్షమించేది లేదు

### బూర్జవ పార్టీలతో కలిసి విప్లవాన్ని

### పార్టీని మోసం చేస్తే సహించేదే లేదు

### ఎస్డిఎల్సి కార్యదర్శి మోకాల మురళీకృష్ణ

బయ్యారం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ కార్యాలయంలో గార్ల బయ్యారం సంబంధించిన సబ్ డివిజనల్ కమిటీ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన సిపిఐ (ఎంఎల్) నూడెమోక్రసీ జిల్లా ఎస్ డి ఎల్ సి కార్యదర్శి మోకాల మురళీకృష్ణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఏమిటంటే గత కొంతకాలంగా బయ్యారం మండలం పరిధిలోని మిరియాల పెంట గ్రామపంచాయతీ చెందిన కామ్రేడ్ సనప పొమ్మయ్య పార్టీ విధివిధానాలకు పార్టీ కట్టుబాట్లకు సంబంధం లేకుండా,బూర్జువా పార్టీలతో కలిసి, పార్టీకి అంటి ముంటున్నట్లు వ్యవహరిస్తు అవకాశవాద రాజకీయం అక్రమాలు చేస్తున్నాడనే నేపథ్యంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ఆయనను నుంచి పార్టీ నుంచి తొలగిస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా సిపిఐ



(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నుండి ప్రాథమిక సభ్యత్వం , నిర్మాణ బాధ్యతలు నుండి తొలగించడమే కాకుండా, సనప పొమ్మయ్యను బహిష్కరించాలని గార్ల బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం చేయడం జరిగిందని ఎస్ డి ఎల్ సి కార్యదర్శి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ తెలియజేశారు. అదేవిధంగా సనప పొమ్మయ్య గత కొంతకాలంగా ఆర్థిక అరాచకత్వం, నిర్మాణ ఉల్లంఘనలకు పాల్పడుతున్నాడని, పలుదాఫాలుగా ఆయనను సరి చేసుకోవాలని సూచన చేసినప్పటికీ పద్ధతిని మార్చుకోవడం లేదు. బూర్జవ పార్టీలతో మీలాకత్తై పార్టీ నిర్మాణ పద్ధతులకు భిన్నంగా వ్యవహరిస్తున్నాడు. ఇకనుండి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి ఆయనకు,ఆయన చేసే పనులకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాము అని వారు ప్రకటన చేశారు. ఈ సమావేశంలో జడ సత్యనారాయణ,ఊకే పద్మ, రామగిరి బిక్షం, మాదంశెట్టి నాగేశ్వరరావు, తుడుం వీరభద్రం,పాక వెంకన్న,రాంబాబు, పూనెం లింగయ్య ,గంగారపు బిక్షం, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన వరి పంటలకు

# నష్టపరిహారం అందించాలి



### మహబూబాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

### ఎండిపోయిన వరి పంటల పరిశీలన

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. సోమవారం చెన్నారావుపేట గ్రామ శివారులోని బతుకమ్మ విగ్రహం, పోలీస్ స్టేషన్ సమీపంలో సాగు నీరు అందక ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదన్నారు. డిబిఎం- 40 కాలువ ద్వారా సమృద్ధిగా సాగునీరు వచ్చేదని పచ్చని పంట పొలాలతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా కనిపించేదన్నారు. కాని కాంగ్రెస్ పాలనలో పంటలకు సాగునీరు అందక, విద్యుత్ సరిగా లేక లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి వందల ఎకరాల్లో రైతులు ఆరుగాలం శ్రమటోడ్చి పండించిన వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కళ్లెదుటే వరి పంటలు ఎండిపోతుండడంతో అంతేకాక పశువులకు మేతగా మారడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఎండిపోయిన వరి పంటలను సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పంటల పై బోనస్ కూడా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూర్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పల మండలం లో నిన్న ఆదివారం కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా తో ఫోన్లో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరు నష్టపోకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లు వద్ద దిగుమతులు త్వరగా వేగంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ను కోరినారు.

## యువతకు వెన్నంటి నేనుంటా

### వరంగల్ కూడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



ఆత్మకూరు ఏప్రిల్ 22 ,(సూర్య న్యూస్): యువతకు వెన్నంటి నేనుంటానని వరంగల్ కూడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి అన్నారు. ఆత్మకూరు గ్రామానికి చెందిన ఇనగాల వెంకట్రాం రెడ్డి కూడా ఛైర్మెన్ గా నియమితులైన సందర్భంగా సోమవారం హనుమకొండలోని ఇనగాల నివాసంలో ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు యువకులు ఇనగాలను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్దపీట వేస్తామని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఉద్యోగ కల్పనా కృషి చేస్తానని సూచించారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తనుగుల సంపత్, ఎల్లబోయిన శ్రీశైలం, దుగ్యాల కిరణ్, కుక్కల మణికంత, గుర్రం అజయ్, శ్రీకాంత్, మోహన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్



సంగెం ఏప్రిల్ 22(సూర్య):రాబోయే వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని గీసుగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్ అన్నారు.సోమవారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలు మేరకు యూత్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం గీసుకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్ అధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఆకాంక్షిస్తూ..మోటర్ సైకిల్ యాత్ర చేశారు.ఈ సందర్బంగా రుద్రప్రసాద్ మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగులు ఇస్తానని చెప్పి,ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిందని అన్నారు.బీజేపీ పార్టీ రైతుల పేర నల్లచట్టాలు తెచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ మండల నాయకులు కొమ్ము వినయ్,పవన్,అభిలాష్,ప్రశాంత్,శివ,అనిల్,రామ్,ప్రకాష్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్ ,నవిన్, తదితరులు పాల్గొన్నారు.



## మచ్చాపూర్ గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం

సంగెం ఏప్రిల్ 22(సూర్య): ఐకమత్యంతో యాదవ కుల సంఘ భవనం నిర్మించుకోవటం అభినందనీయమని అల్లం మర్రెడ్డి అన్నారు.సోమవారం రోజున గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామములో శ్రీ నాగేంద్రస్వామి యాదవ సంఘ భవన నిర్మాణ పనులను యాదవ సంఘం సభ్యులు,సామజిక వేత్త అల్లం మర్రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు బోడకుంట్ల ప్రకాశ్,నరిశెట్టి నరేందర్, వేల్పుల సురేష్,మదాసీ రాంబాబు,యదవ సంఘా నాయకులు మర్రి యల్లయ్య,కుమారస్వామి,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మర్రి రాజలింగం ,గుండబోయిన కుమారస్వామి,మర్రి రాజు,కుమారస్వామి, యాకయ్య, ప్రవీణ్,రాజు,కుంట రమేష్,మంద రమేష్,కునూరీ వీరబద్రా ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్



గీసుగొండ వరంగల్ మేజర్ న్యూస్ సూర్య :ఏప్రిల్ 22: వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో కడియం కావ్యను అధిక మెజార్టీ తో గెలిపించే దిశగా శ్రమ పడాలని భరత్ అన్నారు.గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అద్యక్షుడు రడం.భరత్ ఆధ్వర్యంలో ఊకల్,మంగళ్ తాండా గ్రామాల బీ ఆర్ ఎస్ నాయకులు యాకయ్య, నలుగురు మాజీ వార్డ్ సభ్యులు భుజంగరావు,వీరన్న,నరసింహ ,మంగ్యతో పాటుగా సీనియర్ నాయకులు వీరన్న,బిక్షపతి, రాజు, స్వామి ,రమేష్,భూక్యా.రవి,కెలోతు. రాణిజ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రంలో మాజీ ఎం.పి.టీ.సి .మోహన్ , గణేష్, బాలు సీనియర్ నాయకులు దర్షణాల.రాజు మరియు,పేర్ల. శ్రావణ్,పులి.నగేష్ పాల్గొన్నారు.

## లైన్ తండాలో ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన



గూడూరు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): తమ గ్రామ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ తమ పాడి పంటలు సమృద్ధిగా ఉండి దినదిన అభివృద్ధి చెందుతూ ఆ దుర్గామాత దీవెనలు తమపై ఎల్లప్పుడూ ఉండాలని కాంక్షించి దుర్గామాత దేవాలయమును నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన చేశారు మండలం లైన్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో నిర్వహించి దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు దేదీప్యమానంగా పూజలు నిర్వహించారు. సోమవారం రోజున మూడవరోజు పూజలు నిర్వహించారు లైన్ తండా గ్రామ పెద్దమనుషుల సమక్షంలో మండలంలో ఉన్న కొంతమంది ప్రముఖులతోపాటు జిల్లా నాయకుల సహకారంతో దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు అని తండా పెద్దమనుషులు తెలిపారు. ఆలయ నిర్మాణం తో పాటు దుర్గామాత విగ్రహానికి సహకరించినటువంటి దాతలకు తమ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తమకు ఎల్లవేళల రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కొమ్మాలు మాజీ ఎంపిటిసి కొమండ్ల రమణారెడ్డి, విజేందర్ రెడ్డి, గ్రామస్తులు సురేష్,మాన్సింగ్ సూర్య, లు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు
# సత్వర పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుండి ప్రజల సమస్యలకు సంబంధించిన (18) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత



శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిఎం సివిల్ సప్లయి రాంపతి, ఎల్ డిఎం రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డిఈఓ పాణిని, ఇతర అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## డాక్టర్ కడియం కావ్యకు ఆర్ఎంపి డాక్టర్ల సంఘం మద్దతు



### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆర్ఎంపి డాక్టర్ల సంఘం

పరకాల, ఏప్రిల్ 22, సూర్య న్యూస్: వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు మద్దతు తెలుపుతున్నామని పరకాల ప్రాంత ఆర్ఎంపి డాక్టర్ల సంఘం తెలిపింది. సోమవారం పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో పరకాల ప్రాంత ఆర్ఎంపి డాక్టర్ల సంఘం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి , కడియం కావ్యకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, గన్నోజు శ్రీనివాస్, ఆర్ఎంపి డాక్టర్ల సంఘం అధ్యక్షులు దొమ్మటి బాబురావు, ఎండి యాకుబ్, సదన్ కుమార్, డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## 'శాంతి మండల సమాఖ్య'లో
# సీఏల మీద సీసీల పెత్తనం ఏంటి?

**అధికారుల ఒత్తిడితో సతమతమవుతున్న వివోఏలు**

**సిఏ..సీసీ..లు చేయవలసిన పనులేంటి...?**

**మహిళాల రైతు ఉత్పత్తిదారుల సంఘం మార్క్ పెడ్ సెంటర్ ఎక్కడ...?**

**డీఆర్డీఏ నుండి మండలానికి ఎన్ని ట్రాక్టర్లు....ఏ ఏ గ్రామాలలో ఇచ్చారు...లెక్క చెప్పని అధికారులు**

**వ్యక్తిగత పాస్ బుక్ లేకుండా అప్పు నిల్వాలు తేల్చని అధికారులు**



సంగెం ఏప్రిల్ 22(సూర్య): మండలంలో ఇటీవల ఐకెపి(ఇందిరాక్రాంతి పదం)ఆధ్వర్యంలో రెండు సెంటర్లు ప్రారంభం చెసిల్లు,కాని ఆ సెంటర్లలో కనీస వసతులు లేకపోవడంతో ప్రతి రోజు రైతులు ఆందోళన చెందుతున్న అధికారులు మాత్రం తూ..తూ..మంత్రంగా సెంటర్లు ఓపెన్ చేసి చేతులు దులుపుకున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా మహిళల రైతు ఉత్పత్తిదారుల సంఘం మార్క్ పెడ్ సెంటర్,ఎక్కడ పెట్టారో తెలియక మండల ప్రజలు సతమతమవుతున్నారు.ఇప్పటి వరకు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంగెం మండలంలో డీఆర్డిఏ ద్వారా ట్రాక్టర్లు వచ్చిన విషయం తెలిసిందే...కాని ఆ ట్రాక్టర్లు ఏ ఏ గ్రామాలల్లో నడుస్తున్నాయి..మండలానికి ఎన్ని ట్రాక్టర్లు ఇచ్చారని ఆచూకీ తెలపాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.సంగెం మండలంలో నలభై తొమ్మిది గ్రామాఖ్య సంఘాలు ఉన్న....అందులో ఐదుగురు సిసీలు,నలభై తొమ్మిది మంది సిఏ లు ఉన్న,ఫలితం మాత్రం శూన్యం...ఒక విఓ కు మండల సమాఖ్య నుండి రెండు లక్షలు అప్పు ఉన్న,వ్యక్తిగత పాస్ బుక్ లేకుండా అప్పు నిల్వాలు తెలియక మహిళా సంఘాల గ్రూపులు తర్జనబర్జన పడుతున్నారు.ఇప్పటి వరకు ఒక్క మహిళా సంఘం గ్రూప్ ఎంత కట్టాలో అప్పు నిల్వాలు తేల్చని అధికారులు అంటూ...మహిళా సంఘాల గ్రూపు సభ్యులు మండిపడుతున్నారు.అదేవిధంగా మండలంలో ఉన్న మహిళా సిఏ...లనూ సిసి లు బెదిరింపులకు పాల్పడుతున్నారని,సిసి లు చెప్పిందే వేదం..సిఏ..లు చేయాల్సిందే...అంటూ ఆ సిసి పై మండల ప్రజలు గుసగుసలాడుతూన్నారు.ఇప్పటికైన ఆ సిసి ల పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మండల మహిళా సంఘాలు కోరుకుంటున్నారు

# మసీదు నిర్మాణం పేరుతో అడ్డగోలు వసూళ్లు



## లెక్కలు చూపించకుండా మోసం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి రంగంపేట మసీద్ సభ్యులు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ : మసీదు నిర్మాణం పేరుతో అడ్డగోలు వసూలు చేస్తూ సొంతానికి వాడుకుంటూ సభ్యులకు లెక్కలు చూపించకుండా లెక్కలు అడిగిన సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రంగంపేట మసీదు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మసీదు సభ్యులతో కలిసి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ , ఖాజా కుత్రు లు మాట్లాడుతూ హనుమ కొండ జిల్లాలో పాత సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న మసీదు లో మాజీ కమిటీ గడువు సమయం దాటిన కూడా తనకు తాము మసీదు కమిటీ వాళ్ళము అని చలామణి అవుతూ అమాయక బస్తీ ప్రజలను మోసం చేస్తూ మసీద్ మెయింటెనెన్స్, మసీదు నిర్మాణం పేరట వసూలు చేస్తుండగా స్థానిక ప్రజలు వారి అవినీతి. అక్రమాలు బయట పెట్టడానికి వక్స్ బోర్డ్ హైదరాబాద్ ని సంప్రదించగా వ్యవస్థ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా అవినీతికి తోడ్పడుతున్నారు ఆపై బస్తీ ప్రజలు ఆందోళన చెంది పాత కమిటీ అక్రమ వసూళ్లకు మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో అవినీతి సాక్ష్యాలతో ఫిర్యాదు చెయ్యగా పోలీస్ అధికారులు చర్య తీసుకోకుండానే తమ వినతి పత్రాన్ని తీసివేశారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్ తక్షణ చర్యలు తీసుకొని అవినీతికి పాల్పడుతున్న వ్యక్తులు మాసూమ్ సిద్ధికి, ఇస్మాయిల్. సుభాని. అత్తర్.అబ్దుల్ అలీమ్. చాంద్ ఖాన్ లపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజా పాషా, ఇమ్రాన్ పాషా, అలీ, గౌస్, ఇక్బాల్ పాషా, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



చిట్యాల, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: యాసంగి ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండలంలోని అందుకుతండ, గిద్దె ముత్తారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా తగు చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జీలను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు వెంటనే తరలించాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడానికి జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ 2203/-, బి గ్రేడ్ రకానికి 2183/- రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు చెప్పారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు విక్రయించొద్దని, ఎవరైనా తక్కువ ధరకు కొలుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు ఒకే సారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా వ్యవసాయ అధికారులు సూచించిన తేదీల్లో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు ధాన్యం విక్రయాలకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చినపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం, మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట పిఎసిఎస్ కార్యదర్శి మేరుగు మొగిలి తదితర్లు ఉన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎస్ . రమాదేవి

పరకాల, ఏప్రిల్ 22, సూర్య న్యూస్: అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎస్. రమాదేవి, పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిపలిత శ్రీహరి లుఅన్నారు. సోమవారం ఎంపిపిఎస్ వెలమవాడ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నేరేళ్ల రమాదేవి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుజి . శంకర్ అధ్యక్షత న నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎస్ . రమాదేవి , పిఆర్టి యు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరిలు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు



మోడెం రాజేందర్ బాబు, దగ్గు తిరుపతి రావు, గొల్ల రాజ్ కుమార్, లత, వనజ, సిఆర్పి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపిడిఓ రవీందర్ తహసీల్దార్ రాజ్ కుమార్

సంగెం ఏప్రిల్ 22(సూర్య): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సంగెం మండల ఎంపిడిఓ రవీందర్ తహసీల్దార్ రాజ్ కుమార్ అన్నారు.సోమవారం రోజున గ్రామీణాభివృద్ధి సంస్థ-గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో (ఝాన్సీ లక్ష్మీ బాయి గ్రామ సంఘం) వద్ద కొనుగోలు కేంద్రాలను తసీల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీఓ రవీందర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్ కుమార్ మాట్లాడుతూ...మండలంలోని చింతలపల్లి





గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ ను రైతులు సద్వినియొగం చేసుకోవాలని తేమ లేకుండా శుద్ధి చేసిన ధాన్యాన్ని మాత్రమే కాంట వేయాలని తెలిపారు.ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ.... వద్ద కొనుగోలు చేయుటకు కమీటీ సభ్యులు సిద్దగా ఉండాలని సెంటర్లో ప్యాడి క్లినర్,అప్ డేటెడ్ వేయింగ్ మిషన్,సరిపడ టార్పాలిన్స్,వడదెబ్బ తగలకుండా టెంటు సరిపడ తాగునీరు ఓఆర్ యస్ ఏర్పాటు చేయాలని తెలిపారు.తేమ శాతం 17%,తాలు 1%,మట్టి పెల్లలు రాళ్ల,1%,చెడిపోయిన మొలకెత్తిన మరియు పురుగులు తిన్న ధాన్యం 5%,పూర్తిగా తయారు కాని ధాన్యం ముడుచుకుపోయిన మిశ్రమం 3% తక్కువ రకముల మిశ్రమం చెత్త తాలు పళ్ళు రాళ్ల పిల్లలు లేకుండా తీసుకురాగలరని కోరారు.ఈ కార్యక్రమంల ఎపియం కిషన్,కార్యదర్శి రాజ్ కుమార్,సిసి సురేశ్,శత్రజ్ఞడు,కమీటీ సభ్యులు కవిత,రాధిక,మంజుల,లక్ష్మీ,ప్రవీణ లత విజయ రైతులు ఇండ్ల రవి,పాపయ్య,యాకయ్య,హమాలిలు శ్రీను,భద్రయ్య,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు

# మీ ఇంటి ఆడబిడ్డగా నామినేషన్ వేయబోతున్నాను ఆశీర్వదించండి

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాలోత్ కవిత



మహబూబాబాద్,టౌన్, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలకుమీ ఇంటి బిడ్డ మాలోత్ కవితమ్మ గా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా రెండో సారి మీముందుకు వస్తున్నాను. మంగళవారం రోజు 23న ఉదయం 10.30 గంటలకు మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్నాను. కావున నాడు ఉద్యమ సమయంలో చూపించిన స్ఫూర్తితో మీ ఆడబిడ్డను అయిన నన్ను దీవించడానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని కోరారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ లైవ్ 22 (మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థులు మానసిక ఒత్తిడి జయించా లని జిల్లా వైద్య శాఖ అధి కారి అల్లం అప్పయ్య కోరా రు. ఈనెల 24వ తారీఖున ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదల అవుతున్న దృష్ట్యా, విద్యార్థులు పరీక్షలో ఫెయిల్ అయితే, తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోను కాకూడదని, తిరిగి మళ్లీ పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని, విద్యార్థులు మనో ధైర్యంతో మానసిక ఒత్తిడిని జయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటనలో జిల్లాలోని విద్యార్థులందరికీ పిలుపునిచ్చారు. ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అయినట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉపయోగించుకోవాలని, వారు వెంటనే టోల్ ఫ్రీ టెలి మానస కాల్ సెంటర్ 14416 నంబర్ కు కాల్ చేసి సంప్రదించాలని లేదా ములుగు జిల్లా ఆస్పత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, వారిని సంప్రదించాలని వారికి కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని, పిల్లల పట్ల వారు బాధ్యతాయుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని, కలిగించాలని టేలి మానస టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

# ఉరివేసుకుని మహిళా ఆత్మహత్య



కురవి ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండల కేంద్రము లో ఉరివేసుకుని మహిళ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది .వివరాల్లోకి వెళితే డోర్నకల్ మండలం అందనాలపాడు గ్రామానికి చెందిన మొగిలిచర్ల నాగవేణి (25) ఆంధ్రప్రదేశ్ వత్సవాయి మండలం దుబ్బాక పల్లి గ్రామానికి చెందిన గోపి అనే వ్యక్తితో గత కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది.బ్రతుకుదెరువుకై ఖమ్మం వచ్చి గోపి కారు డ్రైవర్ గా ఓ ప్రైవేట్ వైధ్యుని వద్ద పనిచేసుకుంటున్నాడు.ఈ క్రమంలోనే నాగవేణికి రకరకాల అనారోగ్య సమస్యలతో పిల్లలు కలగరనే మనస్థాపానికి గురై ఆదివారం సాయంత్రం కురవికి చేరుకుని ఓ అద్దె భవనంలో కిరాయికి ఉంటానని నమ్మబలికి గదిలోనే ఈ ఘాతుకానికి పాల్పడింది.ఎంతకీ గది తలుపులు మూసి ఉండటం తో అద్దె భవనం వాచ్ మెన్ కి అనుమానం వచ్చి కిటికీ లో నుండి చూడగా ఫ్యాన్ కు మృత దేహం వేలాడుతుండటంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై గోపి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు..

# యువత రాజకీయంగా ముందుకు రావాలి



యువత ప్రాతినిధ్యం దేశానికి ఎంతో అవసరం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నా గెలుపు కోసం పని చేయండి మీ కోసం నేను పని చేస్తాను

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కష్టపడాలి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలి

కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి

పరకాల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: యువత రాజకీయంగా ముందుకు రావాలని, యువత ప్రాతినిధ్యం దేశానికి ఎంతో అవసరమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం పరకాలలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ యువకుల బలిదానాలు చూసి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ దుర్మార్గపు పాలనతో సర్వనాశనం చేశారని పేర్కొన్నారు.






కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, అక్రమాలు తప్ప ఏమి లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. నా గెలుపు కోసం మీరు పని చేయండి మీ కోసం నేను పని చేస్తాను: కడియం కావ్య నా గెలుపు కోసం మీరు పని చేయండి రానున్న ఐదేళ్లు మీ కోసం నేను పని చేస్తానని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. సమావేశంలో పాల్గొన్న డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమి కొట్లాలని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మూడు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు . కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ప్రాతినిధ్యం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నేతలు, నా యకులు ఎంతో కష్టపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపులో యువత అందరూ భాగస్వాములు కావాలన్నారు. కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఎంతో భవిష్యత్తు ఉందని రానున్న రోజులలో రాజకీయాలలో యువత కృషి మరువ లేనిదన్నారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గన్నోజు శ్రీనివాసాచారి , యువజన కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు రమాకాంత్ , మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు కవల పిల్లలు

## బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్

సంగెం ఏప్రిల్ 22(సూర్య): తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని పదేపదే బహిరంగ సభలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం మూలకంగా బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో చాలా నష్టం జరిగిందని,కానీ ముమ్మాటికి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో కవల పిల్లల లాంటి వారని బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్ అన్నారు.సోమవారం రోజున గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ బిజెపి అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచెర్ల,రెడ్డిపాలెం పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ లలో వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తూ,డోర్ స్టిక్కర్లు వేస్తూ, పాంప్లెంట్ పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకు వెళుతూ, సుడిగాలి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్లమెంట్ సభ్యుల గెలుపును ఎవరు ఆపలేరని దుయ్యబట్టారు.వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ఏ నియోజకవర్గానికి పోయిన ఆ నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలకు దిక్కులేదని దేశవ్యాప్తంగా అమలు చేస్తారట కూటిల రాయి తీయనోడు ఏటీల రాయి



తీసినట్లుగా,కన్నతల్లికి పెట్టనోడు పిన్న తల్లికి బంగారి గాజులు చేపిస్తా అనే చందంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఉందని తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలలో 12 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చ జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామగోని రఘుపతి,డివిజన్ నాయకులు,లెంకలపల్లి స్వామి,రాధారపు మల్లికార్జున్,కునమల్ల రవి,అప్పని సాగర్,నమతా బాజీ రామకృష్ణ,నరిసెట్టి చంద్రమౌళి, గణిపాక స్వామి ,కార్యకర్తలు ,సానుభూతిపరులు ,తదితరులు పాల్గొన్నారు